
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 49 | శనివారం 4 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# రాజధాని పనులు.. ఇక పరుగులు పెట్టాలి

- లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాల్సిందే
- నిర్మాణ సంస్థలు కదుతోంది కేవలం బిల్డింగులు కాదు... రాజధాని
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 4):**

అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని... చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలవైన పనులు ఉండగా... వాటిల్లో రూ. 50, 943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది...లక్ష్యాన్ని ఎంత మేరకు - మిగతా2లో





# విధ్వంసమే జగన్‌కు తెలుసు!

- అమరావతిపై ఇంకా ఆయన విషం కక్కుతూనే ఉన్నారు
- 'మావిగన్' తెరపైకి తెచ్చి అభాసుపాలైన జగన్
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 4):**

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యత అని, గత వారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం, ఇఅఅ, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాబిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి - మిగతా2లో

# ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా

- అబద్దాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- సీఎం రేవంత్‌కు అబద్దాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చు



**కరీంనగర్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్దాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా - మిగతా3లో

# అయ్యో!.. రోడ్డు ప్రమాధ బాధితుల్ని ఆస్పత్రికి తరలించండి !!

## మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 4):**

విజయవాడ సమీపంలోని పిన్నమనేని సిద్ధార్థ కాలేజ్ దగ్గర, ఫ్లై ఓవర్ వద్ద బైక్ పై వెళ్తున్న వృద్ధ దంపతులను శనివారం లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అదే సమయంలో ఆ దారిలో వెళ్తూ వెనువెంటనే తన కాన్వాయ్ ఆపి, ప్రమాద బాధితులను దగ్గరుండి అంబులెన్స్ లో హాస్పిటల్ కు పంపేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం విజయవాడ ప్రభుత్వాసుపత్రి సిబ్బందితో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు.



# ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై ప్రభుత్వం ఫోకస్

**హైదరాబాద్**



ఎస్ఎల్‌బీసీ పనులను వేగవంతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రోజుకు పది నుంచి 14 మీటర్ల సొరంగం తవ్వేలా పనులు సాగాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అవసరమైన మరి కొన్ని ప్రత్యేక పరికరాలను విదేశాల నుంచి త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తరచూ ఆరా తీస్తుండగా, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తారని చెబుతున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదంతో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో నిలిచిపోయిన పనులు తిరిగి ఈ ఏడాది ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు టీబీఎం యంత్రంతో సొరంగం పనులు చేయగా, ప్రమాదంలో యంత్రం దెబ్బ తినడంతో ఆ విధానానికి స్వస్తి పలికారు. అత్యాధునిక సాంకేతిక - మిగతా3లో

# రాజధాని పనులు.. ఇక పరుగులు పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరు పట్ల సీఎం అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్ పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కాంట్రాక్టర్లు సీఎం దష్టికి తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దష్ట్యా చాలా మంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశం పైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగా... ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవి కాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు. వారం, నెల వారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను... నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తే... వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షా కాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి... ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు... ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉంది... ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు. కష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని.. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా... ఫారెస్ట్ అధికారులతోనే అసలు సమస్య వస్తోందనే విషయం సమావేశంలో సీఎం దష్టికి వచ్చింది. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని.. ఎవరి ఒత్తిళ్లకూ గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు కష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అప్రెంటిస్‌షిప్‌నకు ఆర్టీసీ దరఖాస్తుల ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

సవాలుగా మారిన ఈ సమయంలో ఆర్టీసీ సంస్థ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిస్ పథకం ద్వారా అప్రెంటిస్‌షిప్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది.

**మూడేళ్ల శిక్షణ కార్యక్రమం**

ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు వెంటనే ఉద్యోగం సంపాదించలేకపోతున్నారు. ఏ ఉద్యోగానికి వెళ్లినా అనుభవం గురించే ఆరా తీస్తున్నారు. ఎలాంటి అనుభవం లేని అభ్యర్థులు ఉద్యోగం సంపాదించడం నిజంగా ఓ అరుదైన అవకాశం. ఈ నేపథ్యంలో జాతీయ అప్రెంటిస్?షిప్ పథకం ద్వారా ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్‌లు చేసేందుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో ఎంపికైన అభ్యర్థులు శిక్షణతో పాటు ఆర్థిక సహాయం కూడా పొందుతారు. మొత్తం మూడేళ్ల ప్రోగ్రామ్‌గా దీనిని ప్రవేశపెట్టారు. ఎంపికైన అభ్యర్థులకు నెలవారీ స్టైఫెండ్ ఇస్తారు.

**మెరుగైన సేవలకు అవకాశం**

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో మొత్తం 11 డిపోల్లో శిక్షణ అవకాశాలు కల్పించారు. ఇక్కడ ప్రతి దానిలో ఇద్దరు అసిస్టెంట్ మేనేజర్లు పని చేస్తున్నారు. వారు మెకానికల్, ట్రాఫిక్ విభాగాలను పర్యవేక్షిస్తారు. అధిక పని భారం కారణంగా ఆర్టీసీ పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ అప్రెంటిస్?షిప్ కార్యక్రమం అమలుతో ఈ సమస్య దూరం అవుతుందని భావిస్తున్నారు. మేనేజర్లకు సహాయం చేయడానికి అప్రెంటిస్?షిప్ అభ్యర్థులు తోడైతే మెకానికల్, ట్రాఫిక్ విభాగాల నిర్వహణ సులభం కానుంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలను అందించడం సాధ్యం కానుంది.

**ఎవరు అర్హులంటే? :**

ఇంజినీరింగ్ (మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్)
జనరల్ డిగ్రీ – బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ.




2020–21 ఏడాదిలో లేదా ఆ తర్వాత ఈ కోర్సులను పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

నెలవారీ స్టైఫెండ్ వివరాలు : ఇంజినీరింగ్ అభ్యర్థులు మొదటి సంవత్సరంలో రూ.18,000, రెండో సంవత్సరంలో రూ.20,000, మూడో సంవత్సరంలో రూ.22,000 నెలవారీ స్టైఫెండ్‌ను తీసుకుంటారు. నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులకు రూ.16,000, రూ.17,500, రూ.19,000 లభిస్తాయి.

దరఖాస్తు ఎలా చేయాలంటే : ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలి. పూర్తి వివరాల కోసం ఫ్త్రీజూం://అఫ్ం.వసబఝ్అశీఅ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

"ఇంజినీరింగ్?, నాన్? ఇంజినీరింగ్? అభ్యర్థులు ఆర్టీసీ కల్పించిన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తు చేసిన వారిలో అర్హులను ఎంపిక చేసి డిపోలకు కేటాయిస్తారు. అన్ని అంశాల్లో నైపుణ్యం సాధించేలా శిక్షణకు ప్రణాళిక సిద్ధం చేశాం" – విజయభాస్కర్, ఆర్టీసీ అధికారి.?

సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ కొత్త నిర్ణయం : ఇదిలా ఉండగా, ప్రమాదాల నివారణకు ఆర్టీసీ ప్రత్యేక చర్యలు అమలు చేస్తోంది. ఇటీవల ప్రమాదాలకు గురైన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా డ్రైవర్లు తమ విధులను మొదలు పెట్టే ముందు మద్యం సేవించారా లేదా అని ధృవీకరించడానికి డిపోల్లో తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. కొందరు డ్రైవర్లు విధుల్లో ఉండగా మొబైల్ ఫోన్లు వాడుతున్నారని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రారంభంలో ప్రయోగాత్మకంగా కొన్ని డిపోలను ఎంపిక చేశారు. ఈ విధానాన్ని క్రమంగా అన్ని డిపోల్లో రానున్నాయి. ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

# కాంగ్రెస్‌కు దూరమౌతున్న సీనియర్లు

-మొదటిపేజీ తరువాయి

హస్తం పార్టీకి హ్యాండ్ ఇస్తున్నారు. ఇప్పటికే జగిత్యాలకు చెందిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీని వీడారు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న ఆయన పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారు. అలాంటి నేత కాంగ్రెస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది.తనకు అన్యాయం జరిగిందని, గుర్తింపు ఇవ్వలేదన్న ఆవేదనతో..సొంత పార్టీ అధిష్టానం, రాష్ట్ర పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు జీవన్‌రెడ్డి. ఇప్పుడు మరో కుటుంబం కూడా కాంగ్రెస్‌తో బంధం తెచ్చుకుంది. దివంగత నేత డి. శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయడానికి రెడీ అయ్యారట. గత ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశిస్తే ఇవ్వలేదని..కార్పొరేషన్ పదవి ఇస్తామని మొండి చెయ్యి చూపారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి లాయల్‌గా ఉన్నా పదవి ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు సంజయ్.కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి రాష్ట్రంలో రథసారథిగా పని చేసిన డి.శ్రీనివాస్‌కు..రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. డీఎస్ పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. అలాంటి డీఎస్ తెలంగాణ ఏర్పడిన తర్వాత అనివార్య కారణాలతో కాంగ్రెస్‌ను వీడారు. బీఆర్ఎస్‌లోకి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీపై మమకారంతో తిరిగి వస్తున్నానని..తాను చనిపోతే తనపై కాంగ్రెస్ జెండా కప్పాలంటూ చెప్పిన నాయకుడు డీఎస్.ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చినా తన ఇద్దరు కుమారుల్లో నిజామాబాద్ ఎంపీ అరవింద్ బీజేపీలో ఉన్నారు. డీఎస్ మరో తనయుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. డీఎస్ మరణానంతరం కూడా..ఆయన పెద్ద కొడుకు సంజయ్ కాంగ్రెస్‌తోనే ఉంటూ వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా..సంజయ్ విషయంలో పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదట. పైగా ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా ఉన్న మహేష్ గౌడ్‌కు డీఎస్ కుటుంబానికి కాస్త గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్ ఉన్నంత కాలం పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ తనకు ఎలాంటి ప్రాధాన్యత దక్కదనే ఆలోచనకు వచ్చిన సంజయ్..కాంగ్రెస్ వీడుతున్నారట.కాంగ్రెస్‌తో బలమైన బంధం ఉన్న జీవన్ రెడ్డి దారిలోనే డీఎస్ కొడుకు సంజయ్ నడవాలనే ఆలోచనలో ఉన్నారట. జీవన్ రెడ్డికి, డీఎస్‌కు మధ్య మంచి స్నేహం ఉండేది. అందుకే జీవన్ రెడ్డి దారిలో సంజయ్ వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారట. సంజయ్ కూడా బీఆర్ఎస్‌లో చేరే ఛాన్స్ ఉందనే చర్చ జోరుగా నడుస్తోంది. పైగా ఇద్దరు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అంతో ఇంతో పట్టున్న నేతలు కావడంతో..కాంగ్రెస్‌కు అంతో ఇంతో డ్యామేజ్ తప్పదన్న చర్చ జరుగుతోంది.మరో దివంగత నేత పీజేఆర్ మరణానంతరం తనయుడు కూడా గతంలోనే కాంగ్రెస్ పార్టీని వీడి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగు తున్నారు. తన తండ్రి పార్టీకి చేసిన సేవలను గుర్తించైనా తగిన గుర్తింపు ఇవ్వలేదన్న అసహనంతో విష్ణువర్ధన్‌రెడ్డి హస్తం పార్టీని వీడారు. ఇలా కాంగ్రెస్‌తో అవినాభావ సంబంధం ఉన్న కీలక నేతలు..లీడర్ల వారసులు పార్టీని వీడుతుండటం తెలంగాణ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి..

**హైదరాబాద్ :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## విధ్వంసమే జగన్‌కు తెలుసు!

-మొదటిపేజీ తరువాయి

చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివద్ధినే దష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు

## ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై ప్రభుత్వం ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

పరిజ్ఞానాన్ని ఉపయోగించి డీబీఎం విధానంలో పనులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఫాల్ట్ షియర్ జోన్లను నిర్ధారించేందుకు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలీ బోర్న్ సర్వే నిర్వహించారు.

**కాస్త వెనక్కి వెళ్లి – అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం**

మిగిలిన సొరంగ మార్గంలో నాలుగు ప్రధాన షియర్ జోన్లను గుర్తించారు. వాటిని దృష్టిలో పెట్టుకొని పనులు సాగిస్తున్నారు. మొత్తం 43 కిలోమీటర్లకు పైగా ఉన్న సొరంగంలో ఇంకా తొమ్మిది కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన పనులు పునః ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం రెండు వైపుల నుంచి పనులు జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 86 మీటర్లకు పైగా తవ్వకం జరిగింది. ఒకవైపు ఎనిమిదిన్నర మీటర్లు తవ్వగా, మరోవైపు 77 మీటర్లకు పైగా తవ్వారు. ఇన్ లైట్ వైపు నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతాని కంటే కాస్త వెనక్కి వెళ్లి, అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం తవ్వుతున్నారు.

**గుర్రపునాడ ఆకారంలో తవ్వకాలు**

ఇప్పటి వరకు సొరంగం వృత్తాకారంలో పది మీటర్లతో తవ్వగా, ఇప్పుడు గుర్రపునాడ ఆకారంలో తొమ్మిది మీటర్ల మేర తవ్వుతున్నారు. దాంతో నీరు తీసుకునే సామర్థ్యంలో ఎలాంటి మార్పు ఉండదని అంటున్నారు. పనులను మరింత వేగవంతం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఆ మేరకు గుత్తాదారుపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అటు విదేశాల నుంచి మరో 3, 4 పరికరాలు రావాల్సి ఉందని, వాటిని వీలైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

**త్వరలో రేవంత్ రెడ్డి సమీక్ష**

రోజుకు పది నుంచి 14 మీటర్ల వరకు సొరంగం తవ్వకం జరిగేలా చూడాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని భావిస్తున్నారు. ఎస్?ఎల్?బీసీ పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అవసరమైన ఆదేశాలు ఇస్తున్నారు. ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక పర్యవేక్షక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి, రెండు రోజుల్లో ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించి, కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. ఈ ఏడాది బడ్జెట్?లో ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించారు. 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది.

## ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా

-మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడు తూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్డుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డుకుంటాం. బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు.

## మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో కీలక మార్పులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పౌర సేవలను డిజిటల్ రూపంలో ప్రజలకు చేరవేసే మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 15 ఏళ్లుగా ఉన్న పెంపు డిమాండ్‌ను ఇన్ని రోజులు నెరవేర్చారు. ఇప్పుడు పెరిగిన ఛార్జీల ప్రకారం ఏయే సర్టిఫికెట్లకు ఎంత వసూలు చేస్తారో చూద్దాం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఉత్తర్వుల మేరకు, బుధవారం నుంచి అన్ని రకాల పౌరసేవలపై వినియోగ ఛార్జీలు పెరిగాయి. గతంలో కేవలం వినియోగ ఛార్జీలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం వీటికి 18 శాతం జీఎస్టీని అదనంగా చేర్చింది. మీ సేవలో అందించే సేవలను ప్రధానంగా రెండు కేటగిరీలుగా విభజిస్తారు. కేటగిరి ఏలో ఉండే డాక్యుమెంట్ స్కాన్ లేదా సంబంధిత విభాగాల విచారణ అవసరం లేని సేవలు ఉంటాయి. గతంలో దీనికి 35 రూపాయలు వసూలు చేసే వారు. ఇప్పుడు దీన్ని 62 రూపాయలకు పెంచారు.కేటగిరి బీలో వివిధ శాఖల విచారణ లేదా పరిశీలిన తర్వాత అందించే సేవలు వస్తాయి. ఈ కేటగిరి కింద అందించే సేవలకు 45 రూపాయలు తీసుకునే వాళ్లు. ఇప్పుడు దాన్ని 80 రూపాయలకు పెంచారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన పెంపు 50శాతమే అయినప్పటికీ జీఎస్టీని కూడా పరిగణలోకి తీసుకుంటే ఈ భారం 77 శాతం నుంచి 78 వరకు పెరుగుతుంది. ఈ ధరల పెంపు ముఖ్యంగా సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లి వారిపై ప్రభావం చూపనుంది. ఇప్పటి వరకు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునే వారు కేవలం 45 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పుడు ఆ సర్టిఫికెట్ కోసం 80 రూపాయలు చెల్లించాలి. గతంలో దరఖాస్తుతోపాటు నాలుగు కంటే ఎక్కువ పేజీలు స్కాన్ చేయాల్సి వస్తే పేజీకి రెండు రూపాయలు వసూలు చేసే వాళ్లు ఇప్పుడు అది 2.50కు పెంచారు. ప్రజలపై భారం వేసిన ప్రభుత్వం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు ఊరట కల్పించింది. వారి కమిషన్లు పెంచింది. కేటగిరి ఏలో సేవలకు గతంలో 13 రూపాయల కమిషన్ ఉండేది. దీన్ని ఇప్పుడు 40.34 రూపాయలకు పెంచారు. కేటగిరి బీ సేవలకు 52.10 రూపాయాల కమిషన్ ఇస్తారు.

# నందిగామలో త్వరలోనే కేంద్రీయ విద్యాలయానికి శాశ్వత భవనాలు

--- ఎంపీ కేశినేని శివనాథ్

- శాశ్వత భవనం నిర్మాణ ప్రదేశాలను స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి పరిశీలించిన ఎంపీ చిన్ని





**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 4:** నందిగామలో కేంద్రీయ విద్యాలయం కు శాశ్వత భవనాల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా చేపడతామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ) తెలిపారు. నందిగామలో కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న భవనాలను, శాశ్వత భవనాలు నిర్మాణం చేయనున్న రాఘువాపురంలోని ప్రాంతాన్ని స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తో కలిసి శనివారం ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) పరిశీలించారు.

ఈ సందర్భంగా ముందుగా తాత్కాలిక భవనాల ను పరిశీలించిన ఎంపీ చిన్ని ఆయా భవనాలలో సౌకర్యాలను ప్రిన్సిపల్ పంకజ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు అడ్మిషన్లు వస్తాయో వివరాలు తెలుసుకున్నారు. ఫర్నిచర్, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాల వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.... నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యావకాశాలను మెరుగుపరిచేందుకు నందిగామలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభమైందన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎమ్మెల్యే సౌమ్య కృషి, సహకారం ఉందన్నారు. నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం పార్లమెంటులో సైతం మాట్లాడడం జరిగిందన్నారు. ఇవేమీ తెలియని కొంతమంది అజ్ఞానులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నందిగామ టిడిపి శ్రేణులు, ఎమ్మెల్యే సొంత నిధులతో తాత్కాలిక భవనాన్ని కేంద్రీయ విద్యాలయం కోసం ఏర్పాటు చేశారంటూ అభినందించారు. త్వరలోనే కేంద్రీయ విద్యాలయానికి శాశ్వత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో పోసిబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ రూరల్ పార్టీ మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిరుమామిళ్ల కృష్ణ, నందిగామ మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి





- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 4 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎక్కడ తాగునీటి సమస్య రావడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారుకలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు జిల్లాలోని అన్ని మండలాల్లో 'తాగే నీరు' సరఫరా మరియు నీటి సంరక్షణ పనులపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం ఎంపీడీఓలు మరియు డిప్యూటీ ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వేసవి దృష్ట్యా ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న నీటి కుంటలు, చెక్ డ్యామ్‌ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

క్షేత్రస్థాయిలో నీటి సమస్యలపై ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శులతో నీటి సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏ ఒక్క గ్రామంలో కూడా నీటి సమస్య ఉండకూడదని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎక్కడైనా చేతి పంపులు లేదా మోటార్లు మరమ్మతులకు గురైతే వెంటనే బాగు చేయించాలని సూచించారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ నీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. తాగునీటి పనులకు సంబంధించి నిధుల కొరత లేదని, ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సమత, డిప్యూటీ సీఈఓ సుబ్బయ్య, పీడీ డిఆర్డిఎ నరసయ్య,పిడి ఐసిడిఎస్ విజయేంద్ర ప్రసాద్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జున, అధికారులు, పాల్గొన్నారు.

## వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి చక్రస్నానం

- రాత్రి ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు





**అంకుశం న్యూస్ కడప ఏప్రిల్ 4:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు.ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5వ శ్రీ కోదండరాముని పుష్పయాగం :శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

## బీఆర్ నాయుడును పదవి నుంచి తప్పించాలి..!

- తిరుమల లడ్డూ పవిత్రపై వివాదం సృష్టించారు
- మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- చిన్మయనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 4 :** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సద్గుణాలు, సకల గుణాలు ఆధారాలతో సహా బయట పడినా చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు. వెంటనే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును ఆ పదవి నుంచి తొలగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచిబుద్ధి ప్రసాదించాలని కోరుతూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాప్తాడు మండలం చిన్మయనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు పూజలు చేశారు. అనంతరం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతాన్ని, దేవుడిని రాజకీయాల్లోకి తీసుకొస్తున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను ప్రశ్నార్థకంగా మార్చారు.

**లడ్డూ వివాదం -- నివేదికలున్నా ఆరోపణలు**

లడ్డూ తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదని దర్యాప్తు సంస్థలు నివేదికలు ఇచ్చినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు బాత్రూం యాసిడ్, జంతువుల కొవ్వు కలిసిందని మాట్లాడడం సిగ్గుచేటు. హిందూ సమాజం ఈ విధానాన్ని గమనిస్తోంది.టీటీడీ చైర్మన్‌పై చర్యలు ఎందుకు లేవు?

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు సంబంధించిన వీడియోలు బయటపడినా కూడా చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. వెంటనే ఆయనను పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.సనాతన ధర్మాన్ని పాటిస్తున్నానని చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్... టీటీడీ చైర్మన్ రాసలీలలు బయటకు వచ్చినా .. ప్రశ్నించకుండా ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, టీటీడీలో అపచారం జరిగినా స్పందించకపోవడం విచారకరం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కూడా ఆయన స్పందించలేదని విమర్శించారు.

**కూటమి ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**

కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం అవినీతిలో మునిగిపోయిందని, ఏబీ వెంకటేశ్వరరావు, శివాజీ, కొలికపూడి శ్రీనివాసరావు వంటి వారు కూడా బహిరంగంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

## అమరావతి రాజధాని కి అపురూప స్వాగతం !





**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** రాష్ట్ర రాజధాని గా అమరావతి రూప్నc దిద్దుకోవడం తెలుగుదేశం పార్టీ కి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషి కి ఇది నిదర్శనం తెలుగు జాతికి గర్వ కారణం అని 15 వార్డు చేనేత టీడీపీ నాయకులు పల్లెం కృష్ణ పేర్కొన్నారు.సరికొత్త రాజధాని కి రాజముద్ర లభించడం విశేషం అమరావతి చంద్రన్న కలల పంట అంటూ వారికి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంతటా అమరావతి సంబరాలు ఘనంగా జరుపుకోవడం తెలుగు వారికి ఎనలేని గర్వ కారణం అన్నారు.

## క్షేత్రస్థాయిలో గ్రామ సందర్శనతోనే సమస్యలపై పట్టు - ఎంపీడీవో బి. విజయలక్ష్మి



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఏప్రిల్ 4:** పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, నిరంతరం గ్రామాల్లో పర్యటించినప్పుడే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన, పట్టు వస్తుందని రాప్తాడు ఎంపీడీవో బి. విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, ప్రత్యేక అధికారులతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రజల మధ్యకు వెళ్లినప్పుడే అసలైన సమస్యలు వెలుగులోకి వస్తాయని, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు. సమస్యల పరిష్కారంలో ప్రత్యేక అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రతి పైసా లెక్క, అభివృద్ధి పనుల వివరాలు మరియు ప్రభుత్వ ఆస్తుల రిజిస్టర్లు అత్యంత పారదర్శకంగా, పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఫిజికల్ రికార్డులతో పాటు ఆన్‌లైన్ పోర్టల్స్‌లో కూడా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి అందేలా చూడటమే అధికారుల ప్రధాన లక్ష్యం కావాలని, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవోలు అశోక్ బాబు, అచ్చుతానంద బాబు, ఏఓ భానురేఖ, ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ వరలక్ష్మి, ఏఓ క్రిష్ణచైతన్య, ఎంఈఓ ఉన్నారు.

## హరిబాబు, శారద దంపతుల గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఏప్రిల్ 4 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో శనివారం దారపనేని హరిబాబు శ్రీమతి శారద దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని హరిబాబు, శారద దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జన్మభూమి తూర్పు కోడిగుడ్లపాడు లో స్వగృహాన్ని నిర్మించడం ఆనందదాయకమని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో దారపనేని రాజేంద్రప్రసాద్, శ్రీమతి అన్నపూర్ణ దంపతులు, దారపనేని కేశవులు, శ్రీమతి సత్యవతి దంపతులు, తిరివీధి కేశవులు, శ్రీమతి బుజ్జమ్మ దంపతులు, దారపనేని కృష్ణ, శ్రీమతి సునీత, కుమారుడు జగదీష్ కుటుంబ సభ్యులు, దంపతులు, తిరివీధి జనార్దన్ రావు, తిరివీధీ కృష్ణమూర్తి, ముకుందరావు, దారపనేని కామేశ్వరరావు, దారపనేని అంకయ్య, గిరి బాబు, కార్తీక్, దారపనేని పాపారావు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తిరివీధి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో గృహప్రవేశ కార్యక్రమములో పాల్గొన్నారు.

## అనంతలో 6న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన

- : జేఎన్టీయూలో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- : రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు..





**అంకుశం న్యూస్అనంతపురం, ఏప్రిల్ 04 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోఈనెల 6వతేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధత అధికారులను ఆదేశించారు. ఈనెల 6వతేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జేఎన్టీయూలో నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి రానున్న నేపథ్యంలో శనివారం జేఎన్టీయూలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పరిశీలించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో గెస్ట్ హౌస్ వద్ద, ఆడిటోరియంలో ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డయాస్ ఏర్పాట్లను జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. స్ట్రక్చర్స్ భద్రతను ఆర్.అండ్.బి అధికారులు తనిఖీ చేయాలన్నారు. గోల్డ్ మెడలిస్టులు, విద్యార్థులకు పాసులను మంజూరు చేయాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావు, ట్రైన్ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎస్పిలి మహబూబ్ భాషా, శ్రీనివాసరావు, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఓఎస్డి దేవన్న, పిఆర్వో ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట లో దోమల బెడద

- స్పందించిన జనసేన నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేట వార్డు ప్రజలుగత కొద్ది రోజులుగా దోమల వల్ల డెంగ్యూ జ్వరాలు టైఫాయిడ్ జ్వరాలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాము అని జనసేన పార్టీ 36 వ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి. వార్డులో ఫాగింగ్ పొగ స్ప్రేచేయడం జరిగింది దోమల నివారణ కోసం ఇలా చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు .ప్రతాప్ శీన కళ్యాణి అంజి రవి పాల్గొనడం జరిగింది

# జగన్ నీ తీరు మార్చుకో..





- ఎమ్మెల్యే పరిటాల సునీత
- మరావతికి చట్టబద్ధతపై చెన్నేకొత్తపల్లిలో సంబరాలు
- ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 4:** మావిగన్ అంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్న జగన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అమరావతి రాజధానిగా పార్లమెంట్ లో చట్టబద్ధత లభించిన నేపథ్యంలో చెన్నేకొత్తపల్లిలో సంబరాలు నిర్వహించారు. స్థానిక కూటమి నాయకులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు కార్యకర్తలు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు. టపాసుల్ని కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెలే సునీత కేక్ కట్ చేసి నాయకులకు అందజేశారు. జై అమరావతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రానికి అమరావతిని శాశ్వత రాజధానిగా చేయడం పట్ల గ్రామీణ ప్రాంతాల్లో సైతం హర్షం వ్యక్తమవుతోందన్నారు. గత ఐదేళ్లలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఒక గందరగోళాన్ని సృష్టించారన్నారు. దీని వలన మన పిల్లలు రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిగా అయ్యాక ఇకపై భవిష్యత్ లో ఎప్పుడూ అలాంటి పరిస్థితులు రాకూడదని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం లభించడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది చూసి జగన్మోహన్ రెడ్డి మళ్లీ మావిగన్ అంటూ ఇంకో డ్రామా మొదలు పెట్టారన్నారు. రాజధాని విషయంలో ఇలా వ్యవహరిస్తున్న జగన్ని చూసి అంతా నవ్వుకుంటున్నారని.. ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకుంటే మంచిదన్నారు. లేని పక్షంలో ఈసారి ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే సునీత అన్నారు...

**ప్రజా దర్బార్ లో అధికారులకు ఎమ్మెల్యే సునీత సూచనలు**

చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజా దర్బార్ కార్యక్రమన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఓ, ఎంపీడీఓతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇందులో పోలీసు శాఖకు సంబంధించిన అర్జీలు, భూముల వివాదాలు, వాటిని సర్వే చేయాలన్న విజ్ఞప్తులు, పంచాయతీ రాజ్, నీరు, రోడ్ల, విద్యుత్ శాఖకు సంబంధించిన అర్జీలు, ఐసీడీఎస్ తో పాటు పలు శాఖలకు సంబంధించి అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలు విన్నారు. పోలీస్, విద్యుత్, తాగునీరు వంటి వాటి విషయంలో కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. మరికొన్నింటిని నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించి అధికారులకు కీలక సూచనలు చేశారు. కరువు పనులకు వచ్చే కూలీలు వడదెబ్బ బారినపడకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. భూ సమస్యలు పదే పదే రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. మరోవైపు ఈ కార్యక్రమం అనంతరం మండలంలో 10మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఈ సాయం చేశారు. మొత్తం రూ. 10.12లక్షల సాయం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో వెంటనే స్పందిస్తున్నారని.. గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఆదర్శ నాయకుడు చింత వెంకటేశ్వరరావు

- చింతా వెంకటేశ్వరరావు సంస్కరణ సభలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ ఘన నివాళి
- కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురాం,

**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 4:** టిడిపి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసిన ఆదర్శ నాయకుడు చింతా వెంకటేశ్వరరావు(బుల్లి ) అని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) కొనియాడారు. పెనుగ్రంచిప్రోలు మండలం నవాబుపేటలో ఇటీవల మరణించిన టిడిపి నాయకులు, పిఎసిఎస్ ఛైర్మన్ చింతా వెంకటేశ్వరరావు (బుల్లి ) సంస్మరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) ముందుగా చింతా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ సెంటర్లో ఏర్పాటుచేసిన చింతా వెంకటేశ్వరరావు విగ్రహాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కే డి సి సి ఛైర్మన్ నెట్టెం రఘురాం, నియోజకవర్గ, మండల, గ్రామ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సంస్మరణ సభలో చింతా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీ కేశినేని చిన్ని నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాద్ (చిన్న) మాట్లాడుతూ...చింతా వెంకటేశ్వరరావు(బుల్లి




)తో ఉన్న ఆత్మీయ అనుబంధంను స్మరించుకున్నారు. ఎప్పుడు నవాబ్‌పేట వచ్చినా నాకు తమ్ముడి లా ఆత్మీయ ఆహ్వానం పలికేవారన్నారు.గ్రామంలో టీడీపీ పార్టీ బలోపేతంకు చింతా వెంకటేశ్వరరావు చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. అటువంటి ఆదర్శ నాయకుడు వెంకటేశ్వరరావు ఇప్పుడు లేడంటే నమ్మలేక పోతున్నామన్నారు. చింతా బుల్లి ఆత్మ శాంతి కోసం, ఆయన ఆశయ సాధనకు కృషి చేయటం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఎమ్మెల్యే, ఇతర పెద్దలను కలుపుకుని గ్రామంలో చెరువు సమస్య పరిష్కరిస్తామన్నారు. నవాబు పేటకు ఉన్నత పాఠశాల తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వెంకటేశ్వరరావు కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని, చింత వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంలో కూడా ఎంత బాధలో ఉండి కూడా గ్రామ సమస్యలను వారు ప్రస్తావించారన్నారు. నవాబుపేట గ్రామం అభివృద్ధి పట్ల చింతా వెంకటేశ్వర కుటుంబానికి ఉన్న చిత్తశుద్ధి అమోఘం అన్నారు.

చింతా వెంకటేశ్వర కుమారులు చింతా నరేష్, రవి లకు అండగా ఉంటామన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో గ్రామంలో టిడిపి టిడిపి జెండా ఎగురవేసి చింతా వెంకటేశ్వరరావుకు ఘన నివాళి అర్పిద్దామని ఎంపీ చిన్ని అన్నారు.

లిరాష్ట్ర ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ మాట్లాడుతూ...నవాబుపేట గ్రామ అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన నాయకుడు చింతా వెంకటేశ్వరరావు అన్నారు. పార్టీ కష్టకాలంలో సైతం టిడిపి జెండా వీడని నాయకుడన్నారు. చింతా వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి...అని అన్నారు.

మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.... మాజీ ఎంపీపీ గోపాలకృష్ణమూర్తి వేగినేటి గోపాల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన బిడ్డల కోసం కులాకార్ బియ్యం పంపిణీ

- ఆకట్టుకున్న చేతివృత్తులు, వెదురు ఇల్లు
- ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా శబల భోజనాలు

**అంకుశం న్యూస్ విశాఖపట్నం ఏప్రిల్ 4:** శబల భోజనాల పండుగ లో బాగంగా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం కోసం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయరాం నేతృత్వంలో నిర్వహించారు. శనివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ లో నేతృత్వంలో నాల్గవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. దేశంలో ఆరోగ్యకరమైన బిడ్డల కోసం గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేశారు. అలాగే ఇక్కడ నిర్వహించిన చేతివృత్తులు, వెదురు ఇల్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా శబల భోజనాల పండుగ నిర్వహించడం విశేషం.

మట్టి కుండలతో మంచి నీరు అందుబాటులో ఉంచారు. ప్రధానంగా ధనియాలు, సోంపు, జిలకర్ర, లవంగాలు, జాజీ కాయ, యాలకులు, దాల్చినిచక్క, పచ్చ కర్పూరం, వట్టి వేరు , నిమ్మకాయల రసం కలిపిన నీరు అందుబాటులో ఉంచారు. గోవర్ధన గిరి మహేష్ తీసుకు వచ్చిన దేశీయ ఆవులు




చూడడానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే విత్తనాలు, ప్రకృతి ఆధారంగా పండించిన పంటలు అమ్మడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నయన, విఎంఆర్డిఎ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, ఎసిపి మణికంఠ, ఎసిబి డిఎస్పీ హర్షిత, జిల్లా పర్యాటక శాఖ అధికారి మాధవి, జి విఎంసి సిఎం ఒ నరేష్ కుమార్, ప్రకృతి వైనం ప్రసాద్, విశ్వమానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాసరావు, సర్వాయి సంస్థ శైలేంద్ర, ఎయు అల్యూమిని అసోసియేషన్ ప్రతినిధి వఫీరా, పంచగవ్య రామకృష్ణ , విద్యా వేత్త ఇంద్రాణి, యోగా గురువు ఆర్ ఎం వి సత్యనారాయణ, సంకల్ప కళా గ్రామం జమీలియా తదితరులు పాల్గొని మాట్లాడారు.

ప్రకృతి రైతు పిఎల్ ఎన్ రాజు, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగొమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, పాల్గొన్నారు.

## ఉన్నం కుటుంబాన్ని పరామర్శించిన ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

- కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామానికి వెళ్లిన శ్రీరామ్



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 4:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి కుటుంబాన్ని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. ఇటీవల హనుమంతరాయ చౌదరి మరణించిన నేపథ్యంలో కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామానికి శ్రీరామ్ వెళ్లారు. ఉన్నం సతీమణి, కుమారుడు మారుతి చౌదరి ఇతర కుటుంబ సభ్యులను కలిశారు. పెద్దాయన మరణానికి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. తమ కుటుంబం కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీలో ఎంతో సహకారం అందించారని శ్రీరామ్ గుర్తు చేసుకున్నారు. తన తండ్రి పరిటాల రవితో పాటు తల్లి పరిటాల సునీతకు ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. తాను ఎప్పుడు కనిపించినా ఎంతో ప్రేమగా పలకరించే వారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తమ కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు...



## ప్రతిభకు ప్రోత్సాహం... పివిఎస్ పాఠశాల ఆదర్శం :

టెన్త్ టాపర్ గుత్తా రమ్యశ్రీకి రూ. 10 వేల నగదు, ఘనసత్కారం



**అంకుశం న్యూస్ ధర్మవరం, ఏప్రిల్ 4 :** ముదిగుబ్బ మండలంలోని పివిఎస్ పాఠశాలలో ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వహించిన కార్యక్రమం ప్రశంసనీయంగా నిలిచింది. 2024--2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో గుత్తా రమ్యశ్రీ 589 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి. వెంగమ నాయుడు, తమ తల్లిదండ్రులు పాలెపు వెంకటసుబ్బయ్య, పాలెపు సువర్ణమ్మ జ్ఞాపకార్థం గత మూడు సంవత్సరాలుగా టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు రూ. 10,116/- నగదు బహుమతిని అందజేస్తున్నారు. ఈ ఏడాది కూడా గుత్తా రమ్యశ్రీకి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముదిగుబ్బ ఎంఈఓ రమణప్ప మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుచిత్ర, ప్రిన్సిపాల్ మనీషా, పిఈటి జ్యోతి యాదవ్, రమ్యశ్రీ తల్లిదండ్రులు గుత్తా లావణ్య, దామోదర్ నాయుడు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 4:** అనంతపురానికి చెందిన శ్రీ వి.ఎస్.రవి కుమార్ టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10.10 లక్షలు విరాళంగా అందించారు. మేరకు దాత తిరుమలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## ఏప్రిల్ నెలలో శ్రీ కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 4:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ నెలలో విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. ఏప్రిల్ 11, 18, 25వ తేదీల్లో శనివారాలు కావడంతో ఉదయం 6 గంటలకు మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. ఏప్రిల్ 17వ తేదీ అమావాస్యనాడు ఆలయంలో ఉదయం 8.30 గంటలకు సహస్ర కలశాభిషేకం జరుగుతుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవనిర్వహిస్తారు.ఏప్రిల 23నఆలయంలోపుష్పయాగానికి అంకురార్పణ. ఏప్రిల్ 23న శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో పుష్పయాగం.

## వైయస్సార్సీపీ పార్టీకి అండగా వున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.




**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** ధర్మవరం రూరల్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సర్పంచులు గా ఉంటూ, ప్రలోభాలకు లొంగకుండా ఐదేళ్లు పార్టీగా అండగా నిలవడం గర్వించదగ్గ విషయము అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో తమ సర్పంచులకు ఆత్మీయ సభను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ ఒత్తిడిలు భరించి కష్టపడి పని చేశారని మీ నిబ్బ దత్తత మరువలేమని రాబోయే రోజుల్లో పార్టీలో మంచి స్థానం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లాల్సిన అవసరము ఉందని వారు స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ఎప్పుడూ తన మార్పుతో వైఎస్సార్సీపీ జెండా రెపరెపలాడుతుందని తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి ఐదేళ్లపాటు పార్టీని నమ్ముకుని నా వెంట సర్పంచులు నడిచారని మీకు అన్నివేళలా రుణపడి ఉంటారని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీలో మరింత ఉన్నతమైన ప్రాధాన్యత ఇచ్చి తీరుతామని వారు భరోసా కల్పించారు. నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి సర్పంచులకు ఇటువంటి ఆత్మీయ సభను కేతిరెడ్డి తో పాటు సతీమణిశ్రీ మతి కేతిరెడ్డి సుప్రియ కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సర్పంచులు కేతిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ధర్మవరం నియోజకవర్గంలో 70 మంది సర్పంచులకు గాను 64 మంది వైఎస్సార్సిపి పార్టీ తరపున గెలవడం జరిగిందని తెలిపారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే త్రలోభాలకు లొంగి 11 మంది దాకా వేరే పార్టీలో మారడం జరిగిందన్నారు వారందరికీ భవిష్యత్తులో పార్టీలో చోటు ఉండదు అని వారు స్పష్టం చేశారు. గ్రామ కమిటీల సభ్యులతో కలిసి సమిష్టిగా పనిచేసి త్వరలో జరగనున్న సర్ ఓటు సర్వేలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కుట్రలు మోసాలు చేయడంలో చంద్రబాబును మించిన వారు ఎవరు లేరని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి పనులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నా కూడా అధికార పార్టీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు మండిపడ్డారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిగా చట్ట సవరణలు చేసి పార్లమెంటు ఉభయ సభలలో పెట్టి బిల్లును ఆమోదం తెలుపుకున్న వీరు ప్రత్యేక హోదా ఎందుకు అడగడం లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన పూర్తిగా గాడి తప్పిందని తెలిపారు.

## ఘనంగా ముగిసిన 83 వ శ్రీరామ సప్తహం వేడుకలు !



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 4:** ధర్మవరం నేసే పేట శ్రీ శమీ నారాయణ స్వామి ఆలయం లో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీ రామ సప్తహం వేడుకలు శనివారం అన్నదానం కార్యక్రమం తో ముగిసాయి. గజనాణ్య పట్టు సాలె మహిళా సంఘం యువజన సంఘం గజ నాణ్య పట్టు సాలె సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం పల్లెం వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దేవత కృష్ణమూర్తి శ్రీ రామ భజనలు నిర్వహించారు ఇంకా ఈ కార్యక్రమం లో 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ, జి. ప్రసాద్, భోజి, గిర్రాజు శశి, గిర్రాజు రవి, కోటం ఆనంద్, కోటం సుశీల, తదితరులు పాల్గొన్నారు. శనివారం అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది.